విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
బుధవారం /జులై 12 / 2023
https://vijayamdaily.com

## రేవంత్ రెడ్డికి మతిభ్రమించింది

- మూడు గంటల కరెంట్ ఇస్తామని దమ్ముంటే మేనిఫెస్టోలో పెట్టించగలవా..?
- బరాబర్ 24గంటల కరెంట్ ఇచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం
- రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్
- రైతులను ముంచింది కాంగ్రెస్ పార్టీ
- విలేకర్ల సమావేశంలో రేవంత్ రెడ్డిపై మండిపడిన మంత్రి పువ్వాడ

5



## సర్కార్‌కు బీసీలపై చిన్నచూపేందుకు..?

- బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్
- ప్రతి పార్లమెంట్ నుండి 3సీట్లు కేటాయించాలి
- గత కాంగ్రెస్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు
- కుల గణన పై మోడీ నోరు మెదపడం లేదు
- కాంగ్రెస్ అధికారంలో రాగానే కుల గణన చేపడతాం
- రాహుల్ బిసి గర్జన సభను విజయవంతం చేయండి
- ఉమ్మడి జిల్లా బిసి ఐక్య వేదిక సభలో స్పష్టం చేసిన వి.హనుమంత్ రావు

5



# ఉమ్మడి ఖమ్మంలో టిక్కెట్ల ఫైట్

## మాజీ ఎంపీ చేరికతో కాంగ్రెస్‌లో పెరిగిన ఆశావాహుల సంఖ్య

- నాయకుల వర్గ పోరుతో సతమతమవుతున్న అధికార పార్టీ
- బీఆర్ఎస్‌తో దోస్తికి సై అంటున్న కమ్యూనిస్టులు
- దూకుడు పెంచుతున్న బీజేపీ
- దూరలేకపోతున్న టీడీపీ

చంద్రుగొండ, జులై 11 (విజయం న్యూస్):

ఖమ్మం ఉద్యమ గుమ్మం.. రాజకీయ చైతన్యానికి ప్రతిరూపం. సాయుధ పోరు నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు అన్ని ప్రజా పోరాటాలను ఇక్కడ ప్రజలు కీలక భూమి పోషించారు. రాజకీయంగా అత్యంత చైతన్యవంతమైన ఈ జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రతిష్టాత్మకమే. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఎన్నికలు వచ్చాయంటే, రాష్ట్రస్థాయిలో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే ఖమ్మం జిల్లాలో ఉన్న నియోజకవర్గాలు ఒక ఎత్తు..

అది ఒకప్పుడు కమ్యూనిస్టు ఖిల్లా, వామ పక్ష పార్టీలు నక్సలైట్ పార్టీల హవాగా పేరుపొందిన జిల్లా, జిల్లా కేంద్రం నుంచి సుమారు 205 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన అతిపెద్ద జిల్లా.. ఇక్కడ వామపక్ష పార్టీలు, జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల నుంచి ఎందరో ఇక్కడి నుండి చట్టసభలకు ఎన్నికయ్యారు. ఇక్కడ నేతలకు జనాల నాడి చిక్కితే పార్టీలకు పండగే, లెక్కలు తేడా కొట్టాయో నేతల జాతకాలు మారిపోతాయి. అలాంటి జిల్లాపై ప్రధాన పార్టీలో నాకు టికెట్ నాకు టికెట్ అనుకొని పార్టీల్లో గందరగోళం సృష్టిస్తున్నారు....

➤ వివరాలు 02లో..

# యూసీసీ బిల్లుపై రాజీలేని పోరాటం

- యూసీసీ బిల్లును వెనక్కి తీసుకోవాలి
- బిల్లును పార్లమెంటులో అడ్డుకుంటాం
- కేసీఆర్ నాయకత్వంలో ఢిల్లీలో ఉద్యమిస్తాం
- కేంద్రం కుట్రలను ఎండగడతాం
- ప్రజల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష లీడర్, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ / ఖమ్మం జూలై 11(విజయం న్యూస్):

కేంద్రం చెబుతున్న ఉమ్మడి పౌర స్మృతి దేశభ్యున్నతికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఈ చట్టం తూట్లు పొడుస్తుందని ధ్వజమెత్తారు. ఈ చట్టం వల్ల దేశంలో పౌరుల స్వేచ్ఛకు తీవ్ర స్థాయిలో భంగం కలుగుతుందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చు పెట్టే పౌర స్మృతి బిల్లును పార్లమెంటులో అడ్డుకుని తీరుతామని నామ స్పష్టం చేశారు. బిల్లును ఉపసంహరించేంత వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రత్యేక కార్యాచరణ తో బిల్లును పార్లమెంటులో అడ్డుకుంటామన్నారు. ఉభయ సభలను స్తంభింప జేస్తామని చెప్పారు. దేశ అభివృద్ధి ని విస్మరించిన

➤ వివరాలు 02లో..



# ఉమ్మడి ఖమ్మంలో టికెట్ల ఫైట్..?

## ఎందరో మహానుభావులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజకీయంగా ఎదిగిన వారు ఎందరో ఉన్నారు. సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు జిల్లాలో శాసించే స్థాయి ఉన్న నాయకులు ఎందరో ఉన్నారు.. జలగం వెంగళరావు, శీలం సిద్దారెడ్డి, కొనేరు నాగేశ్వరరావు, పువ్వాడ నాగేశ్వరరావు, మల్లుఅనంతరాములు, చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, రజీబ్ అలీ, తుమ్మల నాగేశ్వరరావు, రాంరెడ్డి వెంకట్ రెడ్డి, వరసగా విజయాలు సాధించిన గుమ్మడి నర్సయ్య, ఓటమి ఎరుగని భట్టి విక్రమార్క ఇలా చెప్పుకుంటూ పోతే చాటడంతా చిట్టా ఉంటుంది.. వీళ్లంతా ఖమ్మం జిల్లా నుంచి పెరిగిన వారే.

### మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరికతో కాంగ్రెస్ పెరిగిన ఆశవహుల సంఖ్య

ఇతర పార్టీలో పోటీకి సరైన అభ్యర్థులు లేకుంటే కాంగ్రెస్ కంచుకోట ఖమ్మంలో మాత్రం పోటీకి కొదవ లేకుండా పోయింది. ఒక్కో నియోజకవర్గంలో ముగ్గురు పైగా ఆశావహుల సంఖ్య ఉండడంతో పార్టీలో టికెట్ కు భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే ఇటీవల ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీలో చేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్లో ఆశావాలు సంఖ్య భారీగా పెరిగింది. నిన్నటి మొన్నటి వరకు మాకు టికెట్ వస్తుందని ఆశతో ఉన్న నాయకులు పొంగులేటి కాంగ్రెస్లో చేరికతో సబ్దుగా మౌనం వహిస్తున్నారు. ఆర్థికంగా బలమైన వనరులు కలిగిన ప్రజాదరణ ఉన్న పొంగులేటి ఆయన వర్గీలను కాదని టికెట్ దక్కించుకోవడం కష్టమైన అభిప్రాయంతో హుటాహుటిన తమ వర్గం నేతల వద్దకు వెళ్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితి ఏమిటని తేల్చమని పట్టుబడుతున్నారు. కానీ ఆ నేతలకు అభయం ఇవ్వలేకపోతున్నారు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేసే సర్వే ఆధారంగా ఉంటాయని నేతలకు నచ్చ చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే ఎవరికి వారు ఆశావాహులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, టికెట్ మాకే అంటూ మాకే అంటూ కార్యకర్తలకు గందరగోళం సృష్టిస్తున్నారు. నాయకుల వర్గ పోరుతో సతమతమవుతున్న అధికార పార్టీ:- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినా నాటి నుంచి నేటి వరకు కూడా అధికార పార్టీకి ఇప్పటివరకు పట్టుచీకలేదు. 2014,2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక కొత్తగూడెం, ఖమ్మం మినహా మరి ఏ నియోజకవర్గంలో కూడా విజయం సాధించలేదు.. ఎన్నికల అనంతరం అభివృద్ధి పేరుతో వివిధ పార్టీల్లో గెలిచిన నాయకులను చేర్చుకోవడం వల్లన కొద్దో గొప్పో పట్టు చిక్కింది. కానీ ఆ నాయకులు మధ్య సమన్వయం లేకపోవడంతో పార్టీకి మొదలైన ఈ కష్టాలు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న కానీ, నేతల మాత్రం వర్గాలుగా ఏర్పడి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు. ఎవరికివారు నియోజకవర్గాల్లో క్యాంప్ ఆఫీస్ ఓపెన్ చేసి బలబలాలు నిరూపణకై వెనకాడడం లేదు. రాష్ట్రస్థాయి నాయకులు ఎన్నిసార్లు పిలిచి మాట్లాడిన గాని నేతల తీరు మాత్రం మారడం లేదు.

### కమ్యూనిస్టుల దారేటు..?

ఒకప్పుడు ఖమ్మం జిల్లా అంటేనే కమ్యూనిస్టులు ఖీల్లాగా పిలవబడింది. అలాంటి జిల్లాలో ఇప్పుడు నామమాత్రంగా కమ్యూనిస్టులు ఉన్నారు. ఒకప్పుడు పొత్తులతోనో, ఒంటరిగానో పోటీ చేసే కమ్యూనిస్టులు, ఇప్పుడు ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితి కనిపిస్తోంది.. కమ్యూనిస్టు పార్టీలు సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీలు ఎవరిదారి వారిదే అన్నట్లుగా వారివారికి నచ్చిన పార్టీలతో పొత్తులు పెట్టుకుని రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారు. పొత్తులు పెట్టుకున్న వాళ్లకు ఫలితం దక్కలేదు. సీట్లు గెలవకపోగా, పార్టీలు పూర్తిగా దీనాస్థితిలో పడిపోయాయి. అందుకే ఇది గమనించిన పార్టీ పెద్దలు విడివిడిగా పోటీ చేయడం కంటే, ఉమ్మడిగా పోటీ చేయాలనే ఆలోచనకు వచ్చినట్లు కనిపిస్తున్నారు. కమ్యూనిస్టులందరు ఒక్కటే అన్న నినాదాన్ని బయటకు తీసుకెళ్లాలనే ప్రయత్నం సక్సెస్ అవుతుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నప్పటికి కమ్యూనిస్టులు మాత్రం ఐక్యం కాలేకపోతున్నారు. సీపీఎం,సీపీఐ, సీపీఐ ఎంఎల్ పార్టీల రాష్ట్ర కమిటీ ఒకటి తలుస్తే, కేంద్రకమిటీలు మరోకటి తలుస్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ తో జతకలుస్తున్న కమ్యూనిస్టులు, రాష్ట్రంలో అధికారపార్టీతో పొత్తుపెట్టుకుంటున్నాయి. దీంతో రోజురోజుకు ఆ పార్టీలపై ప్రజలు, పార్టీ నాయకులు విశ్వాసం కొల్పోతున్నారు. అయితే రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టులు సీపీఎం, సీపీఐ పార్టీలు కలిసి పనిచేయాలని అనుకుంటున్నప్పటికి ఆ పార్టీలు బీఆర్ఎస్ తో జతకట్టే అవకాశం లేకపోలేదు. సీపీఐ ఎంఎల్ పార్టీలు కాంగ్రెస్ మద్దతు తెలుపుతూ ఇప్పటికే కార్యక్రమాలను కూడా చేస్తున్నాయి. ఫలితంగా వాళ్లకు కూడా టిక్కెట్ టెన్షన్ తప్పదేమో..?

## నియోజకవర్గాల వారీగా టికెట్ల ఆశవాహులు వీరే..

**ఖమ్మం..**

1.బీఆర్ఎస్ - పువ్వాడ అజయ్ కుమార్,
2. కాంగ్రెస్ - మహ్మద్ జావీద్,
3.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, 4.ముచ్చ విజయ్ బాబు, 5.మానుకొండ రాధా కిషోర్, పుచ్చకాయల వీరభద్రం
3. వైఎస్ఆర్ టీపీ-క్రిష్ణమోహన్, 4. టీడీపీ- కూరపాటి వెంకటేశ్వర్లు, 5. బీజేపీ-గల్లా సత్యనారాయణ

**పాలేరు**

1 బీఆర్ఎస్-కందాల ఉపేందర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, తాతామధు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముదిరెడ్డి మహేందర్ రెడ్డి
2. కాంగ్రెస్-రాయల నాగేశ్వరరావు, రామసహాయం మాదవిరెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, వైఎస్ షర్మిళ, రామసహాయం నరేష్ రెడ్డి.
3. సీపీఎం- తమ్మినేని వీరభద్రం, బీజేపీ- కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీఎస్పీ- అల్లిక వెంకటేశ్వరరావు, టీడీపీ- కూరపాటి వెంకటేశ్వర్లు, సీపీఐ- భాగం హేమంత్ రావు

**వైరా**

1. బీఆర్ఎస్-రాముల నాయక్, బానోత్ మదనలాల్, బానోత్ చంద్రావతి
2. కాంగ్రెస్- మాళోతు రాందాసు నాయక్, బానోతు బాలాజీ నాయక్, బానోత్ విజయభాయి, ధారావత్ రామ్మూర్తి
3. సీపీఎం- బోడా వెంకట్

**సత్తుపల్లి**

1. బీఆర్ఎస్-సండ్ర వెంకట వీరయ్య
2. కాంగ్రెస్-సంభాని చంద్రశేఖర్, కోటూరి మానవతారాయ్, మట్టా దయానంద్, కొండూరు సుధాకర్,
3. వైఎస్ఆర్ టీపీ - గడిపల్లి కవిత, సుబ్బారావు
4. బీజేపీ-నంబూరి రామలింగేశ్వరరావు

**మధిర**

1. బీఆర్ఎస్-లింగాల కమల్ రాజ్, బొమ్మెర రామ్మూర్తి
2. కాంగ్రెస్-భట్టి విక్రమార్క
3. వైఎస్ఆర్ టీపీ-దొంతమాల కిషోర్ కుమార్

**ఇల్లందు**

1. బీఆర్ఎస్- భానోత్ హరిప్రియ, మాలోతు కవిత, బిందు
2. కాంగ్రెస్-కోరం కనకయ్య, డాక్టర్ రవి, దళ్ సింగ్ నాయక్, డాక్టర్ రామచంద్రనాయక్, చీమల వెంకటేశ్వర్లు, ప్రవీణ్,
3. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ-గుమ్మడి నర్సయ్య/ గుమ్మడి అనురాధ
4. వైఎస్ఆర్టీపీ - సుజాత

**కొత్తగూడెం**

1. బీఆర్ఎస్- వనమా వెంకటేశ్వర్లు, జలగం వెంకట్రావు, గడల శ్రీనివాసరావు
2. కాంగ్రెస్- పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పోట్ల నాగేశ్వరరావు, ఎడవల్లి క్రిష్ణ, ధర్మరావు, నాగా సీతారాములు
3. బీజేపీ- కోనేరు చిన్ని, సీపీఐ - కూనంనేని సాంబశివరావు

**పినపాక**

1. బీఆర్ఎస్- రేగా కాంతారావు
2. కాంగ్రెస్-పాయం వెంకటేశ్వర్లు, ధనసరి సూర్య, శ్రీవాణి, విజయగాంధీ, కొమరం లక్ష్మయ్య

**భద్రాచలం**

1. బీఆర్ఎస్-మానే రామకృష్ణ, కోర్స వెంకటేశ్వర్లు, బోధబోయిన బుచ్చయ్య
2. కాంగ్రెస్ - పొదెం వీరయ్య, తెల్లం వెంకట్రావు,
3. బీజేపీ- కుంజ సత్యావతి

**అశ్వరావుపేట**

1) బీఆర్ఎస్-మెచ్చ నాగేశ్వరరావు
2) కాంగ్రెస్- జారే ఆదినారాయణ, తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, వగ్గేల పూజ
3) వైఎస్ఆర్టీపీ- సోయం వీరభద్రం.
4) బీజేపీ-భూక్యాప్రసాద్

# యూసీసీ బిల్లుపై రాజీలేని పోరాటం

మొదటి పేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల్ని విస్మరించి, విద్వేష రాజకీయాలు చేస్తుందని అన్నారు. భారతీయులు ఐక్యతను చీల్చే ఎటువంటి చర్యలనైనా భావసారూప్యత ఉన్న పార్టీలతో కలిసి వ్యతిరేకిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో బీజేపీ కుట్రలను తిప్పికొడ తామని నామ చెప్పారు. విభిన్న జాతులు, కులాలు, మతాలు, ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను హరించే ఉమ్మడి పౌర స్మృతి బిల్లును చట్టం కానివ్వమని స్పష్టం చేశారు. యూసీసీ పై పార్లమెంట్ సాక్షిగా బీఆర్ఎస్ తన గళాన్ని విప్పుతుంద న్నారు. తక్షణమే ఉమ్మడి పౌర స్మృతి బిల్లును వెనక్కి తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ బిల్లు వల్ల దేశ ప్రజలు అయోమ యానికి గురవుతున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా దేశ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని మోదీ ప్రభుత్వం తరతరాల సంస్కృతి సాంప్రదాయాలకు , లౌకికతత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపు కోవాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తీరుతామని నామ అన్నారు. దేశ ప్రజలందరి తరపున బీఆర్ఎస్ గురుతర ఉద్యమాన్ని కొనసాగిస్తుందని నామ చెప్పారు. దేశంలో అపరిష్కృత సమస్యలెన్నో ఉన్నా పట్టించుకోకుండా కేంద్రం యూసీసీ పై మొండిగా వాదిస్తుందని అన్నారు. బీజేపీ నుంచి దేశాన్ని కాపాడు కుంటామని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎప్పుడూ సెక్యులర్ భావాలను, సర్వ మతాలు, కులాలను గౌరవిస్తుంద న్నారు.రాష్ట్రంలో, ఖమ్మంలో మతతత్వ పార్టీలకు స్థానమే లేదని నామ నాగేశ్వరరావు చెప్పారు.

# క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉండే వారు జీవో 59 మంచి అవకాశం

## దరఖాస్తుదారులను కలిసి సర్వే చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జులై 11(విజయం న్యూస్):**

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి జీవో 59 ద్వారా ప్రభుత్వం చేపట్టిన క్రమబద్ధీకరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్-1, 4వ డివిజన్ యూపీహెచ్ కాలని, వేణుగోపాల్ నగర్-2 లలో పర్యటించి జీవో 59 దరఖాస్తుదారులకు డిమాండ్ చెల్లింపుపై అవగాహన కల్పించారు. క్రమబద్ధీకరణ తో చేకూరే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని కోల్పోతే నష్టపోతారని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో 59 క్రింద ఆమోదించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ చేసి, పట్టాలు జారికిగాను ప్రభుత్వ కనీస భూ ధర చెల్లింపుకు డిమాండ్ జారిచేయుట జరిగినదని ఆయన అన్నారు. డిమాండ్ మేరకు చెల్లింపులు చేసి, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి క్రమబద్ధీకరణ చేసి, పట్టాల జారిచేయుట జరుగుతుందన్నారు. క్రమబద్ధీకరణతో సర్వ హక్కులు వస్తాయన్నారు. బ్యాంకర్లు నిర్మాణాలు తదితర అవసరాలకు ఋణాలు అందజేస్తారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్లు సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేయాలని, డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై తగు చర్యలు చేపట్టనున్నట్లు





ఆయన తెలిపారు. అనంతరం 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో జీవో 58 ద్వారా అందిన దరఖాస్తుల క్షేత్ర తనిఖీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి, ఎంత కాలం నుండి ఉంటున్నది, ఇది వరకు ఎక్కడ ఉన్నది, చేస్తున్న వృత్తి గురించి ఆరాతీసి, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డులు, రేషన్ కార్డు తదితరా లను పరిశీలించారు. నిర్మాణాలు ఎప్పుడు చేసింది, ఎంతకాలం నుండి ఉంటున్నది, దానికి సంబంధించి ఆధారాలు సేకరించాలని, తనిఖీ ప్రక్రియ పూర్తి పారదర్శకతతో పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులున్నారు.



# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ఏన్కూరు జులై 11(విజయం న్యూస్)**

రైతులకు మూడు గంటల విద్యుత్ చాలు అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లెవాడ గ్రామంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ధోరణి అలంబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ ధర్మారావు, భూక్య ధర్మ, సత్యనారాయణ, షేక్ బాజీ, సుధాకర్, శివ కృష్ణ, రమేష్, సురేష్, వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూరులో ఘనంగా శీతల పండుగ

**ఏన్కూరు జులై 11 (విజయం న్యూస్)**

మండల వ్యాప్తంగా బంజారాలు మంగళవారం శీతల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా జులై నెలలో మంగళవారం జరుపుకునే ఆచారం ఆనవాయితీగా వస్తున్నది. ప్రస్తుతం ఒకే రోజు జరుపుకొని బంజారాలు ఐక్యతను చాటుతున్నారు. వ్యవసాయం, పశు సంపద, వృద్ధి చెందాలని, అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, బంజారాలు తమ దేవతలను వేడుకున్నారు. నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. తండాల్లో పండుగ సందడి నెలకొంది. మంగళవారం ఉదయం తమ ఇళ్లలో పూజలు చేసుకుని శీతల మాతకు నైవేద్యాలను తీసుకొచ్చి సమర్పించారు. హిమామ్ నగర్, అక్కినాపురం తండా, బద్రు తండా, గార్ల ఒడ్డు, కోనయపాలెం, బురద రాఘాపురం, సూర్య తండా, ఎర్రబోడు తండా తదితర గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు.




# ఫుల్ వీల్స్ చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు

**ఏన్కూరు జులై 11(విజయం న్యూస్)**

మండలంలో ఉన్నటువంటి ట్రాక్టర్ యజమానులు ఫుల్ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు తప్పవని ఏన్కూర్ ఎస్సై బాధావత్ రవి అన్నారు. మండలంలో ఎక్కడైనా దుమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి ఎక్కడంతో రోడ్లకు నష్టం కలుగుతుందని ఆయన కోరారు. ఫుల్ వీల్స్ చక్రాలు పొలాల వద్దనే అమర్చుకోవాలి పొలాలు దమ్ముల అనంతరం పొలాల వద్దే తీసివేసి రోడ్లపైకి రావాలని కోరారు. ఎవరైనా దుమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.




# ఇతరులతో భర్తీ చేస్తే అడ్డుకుంటాం..

**ములుగు/నూగురు వెంకటాపురం/జూలై 11(విజయం న్యూస్):**

గ్రామ పంచాయతీ కార్మికుల స్థానాన్ని ఇతరులతో భర్తీ చేస్తే వారిని అడ్డుకుంటామని ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు రత్నం రాజేందర్ హెచ్చరించారు. పంచాయతీ కార్మికు లు మండల కేంద్రంలో చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారానికి 6రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతు ప్రకటించిన రాజేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుండ మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని అవలంబించాలనుకోవడం సరికాదన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులతో చర్చలు జరపాల్సిన ప్రభుత్వం సమ్మెను నీరుగార్చాలనే ప్రయత్నాన్ని మాను కోవాలన్నారు. జిఓ 51ను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహా చారి, గ్రామపంచాయతీ కార్మికులు రంజిత్, శ్రీను, బుచ్చిబాబు, సమ్మయ్య, నరేష్, అనూష, బాలరాజు, ఆంజనేయులు, శ్రీను, తదితరులున్నారు.



## పలువురికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను పంపిణీ

**తల్లాడ జూలై 11 (విజయం న్యూస్)**

తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో పలువురినీ మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ మేనిఫెస్టో కలపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి కృష్ణయ్య , పొట్రు శరత్ బాబు,గుత్తికొండ శౌరి,మాగంటి శ్రీను, పోట్రూ శ్రీను, మాగంటి వెంకటేశ్వర్లు, కొండా దర్గాయ, బూర్గు శ్రీను, కటికల శ్రీను, జంగా సిద్ద రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపికి కొమ్ము విజయ్ రాజీనామా

**తల్లాడ జూలై 11 (విజయం న్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేసిన కొమ్ము విజయ్ బిజెపి పార్టీ రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలలో దుర్గ పాల్గొంటూ క్షేత్రస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పార్టీ ముందుకెళ్లడానికి అనేక విధాలుగా అందించారు. పార్టీ కోసం ఎంత చేసిన తగిన ప్రాధాన్యత పార్టీ నుంచి దక్కటం లేదని పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.



# బహుజన రాజ్యంలో పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తం

**పారిశుధ్య కార్మికుల గురించి ఏ పార్టీ మాట్లాడడం లేదు**

**జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ**



**బూర్గంపహాడ్, జూలై 11(విజయం న్యూస్)**

తెలంగాణలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తమ డిమాండ్లు పరిష్కారం కోరుతూ గత ఏడు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ నాయకులు సారపాకలోని వారి శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండరని, కాంట్రాక్ట్ గీంట్రాక్ట్ నైజాన్తే అని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని హామి ఇచ్చిన కెసిఆర్ పారిశుధ్య కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని బిఎస్పి ప్రశ్నించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ముఖ్యమంత్రి పదవి ఉంటుందా? అలాగే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉండకూడదని చెప్పిన ముఖ్యమంత్రి పదేళ్లు దాటినా పారిశుధ్య కార్మికులను ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి కష్టపడి ప్రజలను కాపడిన పారిశుధ్య కార్మికులపై కెసిఆర్ ఇంతటి వివక్ష చూపడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ పారిశుధ్య కార్మికులందరిని ఒక ప్రైవేట్ కంపెనీ రాంకీ అనే కంపెనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకే డంపింగ్ యార్డులు, చెత్త సేకరణ వంటి కాంట్రాక్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా మహిళా కన్వీనర్ పలక ఆదిలక్ష్మి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యల గురించి బిజెపి,కాంగ్రెస్,మరియు బిఆర్ఎస్ పార్టీలు ఏవి పట్టించుకోవడం లేదని, కేవలం బిఎస్పి పార్టీతోనే కార్మికుల బతుకులు మారుతాయని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశుధ్య కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ మాట్లాడుతూ అరకొర జీతాలిచ్చి,అనారోగ్యబారిన పడినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అందుకే రాబోయే ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక పార్టీలన్నింటినీ ఓడించి, ఏనుగు గుర్తుకు ఓటేసి బిఎస్పి ని గెలిపించాలని కోరారు. బీఎస్పీ పార్టీతోనే పారిశుధ్య కార్మికుల డిమాండ్లు నెరవేరతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, మహిళా కన్వీనర్ పలకా ఆదిలక్ష్మి , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషు, ఈసీ నెంబర్ కొప్పుల రాంబాబు, సోషల్ మీడియా ఇన్ఛార్జి పొడుతూరి రవీందర్ ప్రసాద్, మండల నాయకులు కణితి రాజు, కనుక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు బిజెపి నేత బీపీ నాయక్ సంఘీభావం

- **కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన.**
- **జాతీయస్థాయిలో అవార్డు తెచ్చిన కార్మికులను విస్మరించడం కెసిఆర్ అహంకారానికి నిదర్శనం**
- **వెట్టిచాకిరి విధానాన్ని రద్దు చేయాలి : జంపాల రవి**



**తల్లాడ జూలై 11 (విజయం న్యూస్)**

స్థానిక మండల కార్యాలయం వద్ద గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని, కార్మికుల శిబిరాన్ని సోమవారం నాడు సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు. సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కలిసి కళ్ళకు గంతలతో మోకాళ్లపై నిలబడి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, ఇతర నాయకులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతిరోజు బ్రతుకు కోసం, ఆత్మగౌరవం కోసం కొట్లాట జరుగుతూనే ఉందని. అమరవీరుల ఆకాంక్షలు నెరవేరలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అవినీతి ఊబిలో దింపారని ఉద్యోగస్తులకు కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్నారన్నారని, పల్లెలను పట్టణాలను ప్రతిరోజు శుభ్రం చేసే గ్రామపంచాయతీ సిబ్బందుల పట్ల వారి డిమాండ్ల పట్టించుకోకుండా ఈ గుడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో నిరంకుశ ధోరణి అవలంబిస్తుందని దుయ్యబట్టారు. పంచాయతీ కార్మికులందరూ కష్టపడితేనే జాతీయ స్థాయిలో గ్రామపంచాయతీ లకు, రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు వచ్చాయని. అయినా వారి కష్టాన్ని గుర్తించకుండా మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అవలంబిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారని, వారికి గౌరవ వేతనం ఇవ్వకుండా కనీస గౌరవం ఇవ్వకుండా వెట్టిచాకిరీ విధానాన్ని కొనసాగిస్తున్నారు. వారికి వెంటనే గౌరవ వేతనాన్ని 20000 రూపాయలను అందించాలని, పంచాయతీ కార్మికుల ందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవిత కనీస బీమా కల్పించాలని, గౌరవార్థం వాళ్ళందర్నీ పంచాయతీ సహకార్యదర్శి, పంచాయతీ సిబ్బందులుగా మార్చాలని, పని గంటల సమయాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్, జంపాల రవి, సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు మట్టా దయానంద్ సంఘీభావం

**గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది**

**తల్లాడ జూలై 11 (విజయం న్యూస్)**



గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పేర్కొన్నారు. మంగళవారం తల్లాడలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆయన సంఘీభావం ప్రకటించారు, ఈ సందర్భంగా కార్మికులకు 5000 ఆర్థిక సాయం అందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాడి నెరవేర్చడంలో విఫలమైందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తామన్నారు, ఆయనతో పాటు సిపిఐ ఎంఎల్ సిపిఎం, తెదేపా నాయకులు సంఘీభావం ప్రకటించారు ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే రామారావు, దుండేటి వీరారెడ్డి, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వేమిశెట్టి నాగన్న, అయినాల రామలింగేశ్వరరావు, డి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన వర్కర్ల ర్యాలీ

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**ఏన్కూరు జూలై 11 (విజయం న్యూస్)**

రెండు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఏన్కూర్ మండల కేంద్రంలో సమ్మె చేస్తూ ఉన్నారు ఈ సమ్మెలో భాగంగా ఏన్కూరు ప్రధాన కోడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను వెంటనే చెల్లించాలని గత సంవత్సరం రెండు రోజులుగా సమ్మె చేస్తే ఆ సమ్మెలో కేసీఆర్ మాట్లాడుతూ వేతనం 3000 రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు సంవత్సరానికి రెండు జతలు నాణ్యమైన చీరలు ప్రభుత్వమే ఇవ్వాలని వంటగ్యాస్ ప్రభుత్వమే ఇవ్వాలని కోడిగుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పిల్లలకు ఇస్తున్నటువంటి మెనూ చార్జీలను వెంటనే పెంచాలని వారు నినాదించారు సుప్రీంకోర్టు నెలకు 21000 జీతం ఇవ్వాలని చెబుతున్న కేసీఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులతో వెట్టిచాకిరి చేస్తుందని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక వెయ్యి రూపాయలు మాత్రమే చేతులు దులుపుకుంటున్నారని వారి చేస్తున్నటువంటి శ్రమను దోపిడీ చేస్తుంది ప్రభుత్వమని వారన్నారు. ఈరోజు పెరిగినటువంటి నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా పిల్లల యొక్క మెనూ చార్జీలను పెంచాలని వేతనాలు 21000 పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల మానవహారం

**ఏన్కూరు జూలై 11 (విజయం న్యూస్)**

ఆరవ రోజు గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె కొనసాగుతుంది సోమవారం కార్మికులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఏన్కూరు ప్రధాన కూడలి వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం ఏన్కూరు ప్రధాన కూడలియందు మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడారు కెసిఆర్ ప్రభుత్వం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నేటికి ఆరవ రోజు సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం వారి పట్ల వారి సమస్యల పట్ల వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభాతం ప్రమాద బీమా కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ గాంధీ ముత్యాలరావు కోటి కమలమ్మ భద్రయ్య కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్‌కు బీసీలపై చిన్నచూపేందుకు..?

**మొదటి పేజీ తరువాయి..**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చుస్తున్నాయని మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మండి పడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి ఐక్య వేదిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు ముందుగా పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షోపన్యాసం చేశారు.అనంతరం వి హనుమంతరావు మాట్లాడుతూ...దేశంలో రాష్ట్రంలో అత్యధిక ఓట్లు బడుగు బలహీనర్గాల వారివే అని ఆ ఓట్లతో గెలిచి వారి సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయడం లేదని అన్నారు.దేశంలో మొట్ట మొదటి సారి భూ




సంస్కరణలు అమలు చేసి ధనికుల భూములు బడుగు బలహీనవర్గాలకు పంపిణీ చేసిన ఘనత ఇందిరా గాంధీదే అని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో ఆ భూము లను ఆక్రమించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.రాహుల్ గాంధీ జోడో యాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారికి మనో ధైర్యం కల్పించారని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానాలతో నేడు బిసి ల పిల్లలు ఉన్నత చదువుల్లో ఉన్నారని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అధికారం లోకి రాగానే కుల గణన చెప్పట్టి తదనుగుణంగా బీసీ రిజర్వేషన్ సవరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం ఉన్న బిసి లకు ప్రతి పార్లమెంట్ నుండి 3 సీట్లు బిసి లకే కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... టిపిసిసి, సిఎల్పీ ఆదేశానుసారం బీసీ ఎస్సీ ఎస్టీలకు నాయకులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.మోడీ కుల గణనపై నోరు మెదపకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది అని అన్నారు.త్వరలో రాహుల్ గాంధీ నిర్వహించనున్న బిసి గర్జన ను విజయవంతం చేయాలని కోరారు.అంతే కాకుండా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో భాగంగా భట్టి విక్రమార్క పాదయాత్ర లో అడుగులో అడుగేసిన ప్రతి బిసి నాయకునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్ని మండలాల నుండి వచ్చిన బిసి నాయకులకు దన్యావాదాలు తెలిపారు.ఇదే ఉత్సాహంతో పని చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే విధంగా బి సి నాయకులు కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ..బిసిలకు న్యాయం జరగాలంటే అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది అని అన్నారు. అనంతరం నేలకొండపల్లి మండలానికి చెందిన బిసి నాయకులను జెర్రిపోతుల అంజనీకుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్,జిల్లా ఎసీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,మాజీ ఓ బి సి సెల్ అధ్యక్షురాలు బుక్కా కృష్ణవేణి,తుమ్మా రాంబాబు,పీసీసీ సభ్యులు మోతుకూరి ధర్మారావు,జిల్లా నాయకులు నాగసీతారాములు, ఖమ్మం మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, పసుపులేటి దేవేంద్రం, తాల్లూరి హనుమంతరావు, కన్నెబోయిన గోపి, ముదుముంతల గంగరాజు యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెల్లంకొండ శరత్,బైరు హరినాధ్ బాబు,సూరంశెట్టి కిషోర్, ఖమ్మం నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డికి మతిభ్రమించింది

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మూడు గంటలు కరెంట్ ఇస్తా అని రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, గాంధీ భవన్ లో దూరిన గాడ్ సే రేవంత్ రెడ్డి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే రైతులకు మూడుగంటల కరెంట్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టాలని సవాల్ చేశారు. మంగళవారం ఖమ్మం వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. విద్యుత్ సంస్థలు ఇచ్చే ముడుపుల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్నారని రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణల్లో అర్థం లేదన్నారు. ప్రభుత్వానికి విద్యుత్ ఇచ్చేవి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఎక్కడైనా ముడుపులు ఇస్తారా..? కనీసం ఈ సంగతి కూడా తెలియకుండా నువ్వు పిసిసి అధ్యక్షుడు ఎలా అయ్యావు అని విమర్శించారు. రైతులకు మేలు చేసే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రైతుల పక్ష పాతి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నాలుగు గంటలు కరెంట్ లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారని, రాత్రిపూట కరెంట్ తో అనేక మంది రైతులు కరెంట్ షాక్ లతో చనిపోయారని, వారి కుటుంబాలు రోడ్డున పడితే కనీసం కాంగ్రెస్ పార్టీ మందలించిన పాపాన పోలేదన్నారు. కరెంట్ అడిగినందుకు గుర్రాలతో తొక్కించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..? అని ప్రశ్నించారు. అలాంటి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేయబోదని, రైతులను గౌరవిస్తూ, రైతుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రేవంత్ రెడ్డి 3గంటల కరెంట్ ఇస్తే చాలు అంటూ మతిలేని మాటలను మాట్లాడుతున్నాడని, ఆయనకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ 3గంటల కరెంట్ ఇస్తుందని ప్రకటించాలని సూచించారు. బరాబర్ తెలంగాణ రైతులకు 24గంటల కరెంట్ ఇచ్చేది ఇచ్చేదేనని, నాణ్యమైన కరెంట్ ను సరఫరా చేసే ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమని కొనియాడారు. తప్పుడు మాటలు మానుకోవాలని, లేకపోతే ప్రజలు చెప్పులు తీసుకుని తరుమాతరని దుయ్యబట్టారు.

## సీఎం కేసీఆర్ లాంటి మొనగాడు తెలంగాణకు అవసరం

కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చే కొత్త చట్టం దేశానికి మంచిది కాదని తద్వారా పౌరుల స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల్ని ఇబ్బందులు పెట్టేలా చేస్తుందన్నారు. ఆర్ యస్ పార్టీ ఎప్పుడు సెక్యులర్ భావాలను గౌరవిస్తుందని, సర్వ మతాలకు, సర్వ కులాలను గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి వదిలిన రుగ్మతలే ఈ దేశానికి ఇబ్బంది గా మారాయని, అవ్వే ఇంకా పట్టి పీడిస్తున్నాయి ధ్వజమెత్తారు. ఎన్ డీఏ చట్టాలను కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోవడం లేదో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ ఉమ్మడి పౌరసత్వంపై నోరు మెదపడం లేదు అందుకో చెప్పాలని..? మీ జూడో యాత్ర గుజరాత్ రాష్ట్రంలో ఎందుకు పెట్టలేదో చెప్పాలన్నారు. మేం ఏ పార్టీకి టీమ్ లు కాదని, మేం ప్రజల టీమ్ అన్నారు. బిజెపికి బీటీమ్ కాంగ్రెస్స్ అని ప్రజలు గ్రహిస్తున్నారని, బీజేపీ కి అనుకూలంగా బీఆర్ యస్ కలిస్తే నేను రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఖమ్మంలో మతతత్వ పార్టీలకు చోటు లేదని, ఎన్నికల ముందు ఆఫ్ టోపి పెట్టుకునే నాయకులు వస్తారు, ప్రజలకు టోపి పెట్టి వెళ్ళిపోతారని చురకలు అంటించారు. కరోనా సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎటు పోయారు, కనీసం కాకరకాయ కూడా పెంచలేదు.. ఇప్పుడు దొంగ ప్రేమలు ఒలకబోస్తే మిమ్మల్ని ఎవరు నమ్మరన్నారు. కేసీఆర్ లాంటి మొనగాడు మాత్రమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని, ఈ దేశాన్ని నాడు గుల్ల చేసింది కాంగ్రెస్, నేడు బీజేపీ చేస్తున్నదన్నారు. ముస్లింల పట్ల క్రిస్టియన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును అడ్డుకోవాలని, 2006లో బాబ్రీ మసీదు కూల్చినప్పుడు అధికారములో ఉన్న పార్టీ మీరు కదా.. అప్పుడేమి చేశారని ప్రశ్నించారు.

# ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం..మంత్రి పువ్వాడ

### సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది

### నేటి వరకు మొత్తం 352 మందికి లైసెన్స్

### ఎల్ఎల్ఆర్ లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీవోస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యాలయంలో భాగంగా పాల్గొన్నారు. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రలను మంగళవారం పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే కాలంలో నగరం బాగా అభివృద్ధి చెందిన దృశ్య రోడ్లు వెడల్పు పెరిగిన దరిమిలా వాహనాలు పెరిగిపోయాయని, దానికి తోడు వాహనాల వేగం కూడా పెరిగిందన్నారు. దీంతో వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయని అనేక మంది లైసెన్స్ లేకుండానే వాహనాలు నడుపుతున్నట్లు తన దృష్టికి అనేక మార్లు వచ్చాయని పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 10వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేందుకు నిర్ణయించుకున్నామని, పువ్వాడ ఫౌండేషన్ ద్వారా సొంతంగా దాదాపు రూ.50 లక్షలు భరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వాహనాలు విపరీతంగా పెరిగాయని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య కూడా నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. రవాణా శాఖ గణాంకాల ప్రకారం 2014లో తెలంగాణలో 70 లక్షల వాహనాలు ఉండగా నేడు ఆ సంఖ్య 1.52కోట్లకు చేరిందన్నారు. ఇందులో 1.11కోట్ల ద్విచక్ర వాహనాలే ఉన్నాయని ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు లైసెన్స్ పొందాలని, లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణంగా పోలీసులు అపే జాద్యం పోవాలన్నరు. వారికి పని లేకుండా చేయాలన్నారు. నేడు 93 మందికి ఎల్ఎల్ఆర్ అందజేశామని, నేటి వరకు మొత్తం 352 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీవో కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్,ఎంవీఐ వరప్రసాద్, ఆర్జేసీ కృష్ణ, మేకల సుగుణ రావు, తన్నీరు శోభారాణి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రూ.2వేల కోట్లతో ఖమ్మం నగరాభివృద్ధి

- ఖమ్మం నగరంలోనే 1100 కిలోమీటర్లు రోడ్లు వేశాం
- రూ.5.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ
- ఎసీఎఫ్ రూ.3.20 కోట్లు, సుడా రూ.కోటితో పనులు
- నగరాభివృద్ధిలో భాగంగానే కోట్ల రూపాయలు నిధులు మంజూరు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగర అభివద్ది కోసం రూ. 2వేల కోట్లతో ఖమ్మం నగరాభివృద్ధి చేశానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో ఎస్డీఎఫ్, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా సుడా నిధులు



రూ.కోటి, ఎస్డీఎఫ్ నిధులు రూ.3.20 కోట్లు మొత్తం రూ.5.20 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 14వ డివిజన్, మధుర నగర్ %ు% గొల్లగూడెంలో ఎస్డీఎఫ్ నిధులు రూ. కోటి తో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధురా నగర్ లో సుడా నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు %ు% డ్రెయిన్లను ప్రారంభోత్సవం చేశారు. 20వ డివిజన్, కృష్ణ నగర్ లో సుడా నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. ఎస్డీఎఫ్ నిధులు రూ. కోటి తో నిర్మించనున్నసీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 21వ డివిజన్ పార్శిబంధంలో సుడా నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. అబ్దుల్ కలాం నగర్ లో ఎస్డీఎఫ్ నిధులు రూ. 1.20 కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 40వ డివిజన్ శుక్రవారిపేటలో సుడా నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు %ు% డ్రెయిన్ల ప్రారంభోత్సవం చేశారు. 33వ డివిజన్, పంపింగ్ వెల్ సెంటర్ లో రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు డ్రెయిన్ల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఎన్నడూ విధంగా ప్రతి డివిజన్ లో ప్రజలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామని, కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎస్డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ. 50 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 32 కిలోమీటర్ల మేర సీసీ కాల్వలు నిర్మిస్తున్నామని వివరించారు. మంత్రి అయిన నాటి నుండి ఖమ్మం నగరానికే అన్ని రకాల నిధులు రూ. 2వేల కోట్లు తీసుకొచ్చామన్నారు. ఒకప్పుడు డివిజన్ లు రూ. 10 లక్షలు వస్తే చాలా గొప్ప విషయం, స్థానిక ప్రజాప్రతినిధులు చాలా ఆనందపడేవారని, కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక డివిజన్ లకే రూ.కోట్ల ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ఒక్క ఖమ్మం నగరంలోనే 1100 కిలోమీటర్లు రోడ్లు వేశామని, అవసరం అయిన చోట మరిన్ని రోడ్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు కూరాకుల వలరాజ్, ప్రశాంత లక్ష్మి, ఆళ్ళ నిరీషా రెడ్డి, తోట ఉమా రాణి, మదురి ప్రసాద్, మున్సిపల్ ఏంఈ కృష్ణలాల్, డిఈ ధరణి, నవ్య జ్యోతి, స్వరూప రాణి, పగడాల నాగరాజు, జస్వంత్, తోట వీరభద్రం, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ నేత చిన్నం సంగయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నేత చిన్నం సంగయ్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఖమ్మంలోని జనగర్జన సభకు తన మోటర్ సైకిల్ పై వస్తుండగా వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో సంగయ్య తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆసుపత్రిలో చికిత్సపొంది తిరిగి ఇంటికి వచ్చారనే సమాచారం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, పీసీసీ సభ్యులు వడ్డె నారాయణరావు, మూడుముంతల గంగరాజు, పెంద్ర అంజయ్య, మండల నాయకులు తన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ రోజు జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోగా, బాగా రెస్ట్ తీసుకోవాలని,త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, కిష్టాపురం నాయకులు సత్యనారాయణరెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు హాజరైయ్యారు.

# బోనమెత్తిన ఆడపిల్లలు..

**లంబాడీలు ప్రకృతికి ఆరాధ్యులు..**

**బంజారలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే సీత్ల పండుగ..**

**వెంకటియ్య తండాలో ఘనంగా పండుగ వేడుకలు..**







కారేపల్లి, జూలై 11(విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా బిడ్డలు ఎంతో వైభవంగా జరుపుకునే సీత్ల పండుగ వేడుకలను కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండాలో మంగళవారం ఘనంగా జరిపారు. పండుగ సందర్భంగా స్థానిక మహిళలు బోనమెత్తి గ్రామస్తులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. జూలై నెల ఆషాడ మాసంలో మొదటివారం, రెండో మంగళ వారాల్లో లంబాడి గిరిజనుల సీత్ల పండగ సాంప్రదాయ బద్ధంగా మండల కేంద్రంతో పాటు గిరిజన తండాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆచారం అన్నారు. ఈ సీత్ల పండుగ ప్రాముఖ్యతను గురించి క్లుప్తంగా వివరించారు. పశువులకు రోగాలు రాకుండా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటూ సీత్ల భవాని మాతాకు పూజలు నిర్వహిస్తారని, తండా పొలిమేర, చెరువు గట్ల వద్ద ఒక చెట్టు కింద ఏడుగురు దేవతలతో పాటు దేవతలకు ఎదురుగా లుంకీడియా ప్రతిమను ప్రతిష్టిస్తారు అని తెలిపారు. పెళ్లి కానీ ఆడపిల్లలు జొన్నలు, పప్పు, శనగల ధాన్యాలను నానబెట్టి గుగ్గిళ్ళుగా వండి దేవతలకు నైవేద్యం సమర్పిస్తారని తెలిపారు. అదే విధంగా బోనంతో పాటు పసుపు, కుంకుమ నీళ్లతో యువతులు, మహిళలు సామూహికంగా బయలుదేరి డప్పు వాయిద్యాలతో సీత్ల భవాని దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. పంటలు సమృద్ధిగా పండాలని రైతులు దేవతలను జంతుబలినిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి గిరిజన తండాల్లో ఈ సీత్లా పండుగను ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

# వైభవంగా సీత్ల పండుగ..

**బంజారుల అతిపెద్ద పండుగ ఇదే**
**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండుగ వేడుకలు..**



ఖమ్మం, జూలై 11(విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా బిడ్డలు ఎంతో వైభవంగా జరుపుకునే సీత్ల పండుగ వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. ఆషాడమాసం ప్రారంభ మొదటి మంగళవారం బంజారా సోదరులు అత్యంత వైభవంగా సీత్లా పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా స్థానిక మహిళలు బోనమెత్తి ఊరేగింపుగా వెళ్లారు. బహుజనులు ముత్యాలమ్మ వేడుకలు ఏలా నిర్వహించుకుంటారో అదే తరహాలో బంజారులు కూడా ఊరి శివారులో ఏర్పాటు చేసుకున్న కులదైవ విగ్రహాలకు పూజలు చేశారు. జూలై నెల ఆషాడ మాసంలో మొదటివారం, రెండో మంగళ వారాల్లో లంబాడి గిరిజనుల సీత్ల పండగ సాంప్రదాయ బద్ధంగా మండల కేంద్రంతో పాటు గిరిజన తండాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆచారంగా వస్తుంది. పశువులకు రోగాలు రాకుండా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటూ సీత్ల భవాని మాతాకు పూజలు చేశారు. తండా పొలిమేర, చెరువు గట్ల వద్ద ఒక చెట్టు కింద ఏడుగురు దేవతలతో పాటు దేవతలకు ఎదురుగా లుంకీడియా ప్రతిమను ప్రతిష్ఠించి, పెళ్లి కానీ ఆడపిల్లలు జొన్నలు, పప్పు, శనగల ధాన్యాలను నానబెట్టి గుగ్గిళ్ళుగా వండి దేవతలకు నైవేద్యం సమర్పించారు. అలాగే బోనంతో పాటు పసుపు, కుంకుమ నీళ్లతో యువతులు, మహిళలు సామూహికంగా బయలుదేరి దప్పు వాయిద్యాలతో సీత్ల భవాని దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మ్మడి ఖమ్మం జిల్లాలో బంజారుల సంస్కృతి సంప్రధాయం ప్రకారం గిరిజన నృత్యాలతో, ఆటపాటలతో వేడుకను జరుపుకున్నారు. పాలేరు, వైరా, ఇల్లందు, భద్రాచలం, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో గిరిజనులు అత్యధికంగా ఉంటారు. ఆయా తండాల్లో సీత్లా పండుగను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మహిళలు, చిన్నారులు సంబురంగా హాజరై పండుగను జరుపుకున్నారు. రాష్ట్ర ప్రజలందర్ని చల్లగా చూడాలని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులు నవ్వుతూ ఉండాలని, ప్రజలందరు బాగుండాలని గిరిజన పుత్రులు సీత్లా పండుగ సందర్భంగా వారి ఇష్టదైవానికి పూజలు చేశారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు.





### కూసుమంచి మండలంలో

కూసుమంచి మండలంలోని పలు తండాల్లో సీత్లాపండుగను బంజారులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కేశ్వాపురం పంచాయతీ శివారు దేవునితండా, చింతలతండా, లోక్యతండా, లింగారంతండా, గన్యాతండా, లాల్ సింగ్ తండా, సంధ్యతండా తదితర గ్రామాల్లో ఘనంగా సీత్లా పండుగను జరుపుకున్నారు.

# గ్రామపంచాయతీల భవనాల నిర్మాణం పూర్తి కావాలి

**ఖమ్మం, జూలై 11(విజయం న్యూస్):**

జిల్లాకు మంజూరు అయిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, ఇంజనీరింగ్ అధికారులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల పురోగతి, బిసి సంక్షేమ రుణాలు, గ్రామీణ నీటి సరఫరా, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, తెలంగాణ కు హరితహారం కార్యక్రమ అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 150 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు కాగా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే 84, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖచే 66 భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఇందులో 106 నిర్మాణాలు ప్రగతిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రగతిలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని వాటిని వెంటనే ప్రారంభించాలని ఆయన అన్నారు. స్థల సమస్య ఉన్నచో, వెంటనే పరిష్కరించాలని, లేనిచో అట్టి గ్రామ పంచాయతీ భవనాన్ని అవసరమున్న వేరే గ్రామ పంచాయితీకి మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో బిసి సంక్షేమ రుణాల క్రింద 26451 దరఖాస్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేశారని, ఇందులో 13820 దరఖాస్తులు అర్హులుగా, 2663 దరఖాస్తులు అనర్హులుగా గుర్తించినట్లు, 9968 దరఖాస్తులు విచారణలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన దరఖాస్తుల డాటా ను ఆన్లైన్ నమోదులు పూర్తి చేయాలన్నారు. కేటగిరీల ప్రాధాన్యత క్రమాన్ని సూచించాలని, అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ లబ్ధికి దూరం కావద్దని ఆయన అన్నారు. జిల్లాలో 969 ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు. పాలేరు రిజర్వాయర్ పాత ఇంటెక్ వెల్ సమస్యతో కూసుమంచి లోని 74 ఆవాసాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని ఆయన అన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారమై నీటి సరఫరా జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 864 పాత నీటి వనరులు, 10424 హ్యాండ్ పంప్స్ ఉన్నట్లు, రెగ్యులర్ బోర్, పంప్ సెట్లలో ఏవైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టి, అవసరమైతే ఉపయోగానికి సిద్ధంగా ఉంచాలన్నారు. స్థానిక నీటి వనరులను క్రియాశీలం చేసి, త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో తెలంగాణ కు హరితహారం క్రింద 2023-24 లో మండలాలకు 10 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ అన్నారు. ఇప్పటివరకు 240424 మొక్కలకు గుంతలు త్రవ్వి, 178585 మొక్కలు నాటినట్లు నాటినట్లు ఆయన తెలిపారు. దశాబ్ది సంపద వనాల క్రింద 12 గ్రామ పంచాయతీల్లో ఇర్రిగేషన్ భూముల్లో 12 బ్లాకులు లక్ష్యంగా పెట్టుకోగా, 9 చోట్ల స్థల సేకరణ చేసి, 4200 మొక్కలు నాటినట్లు, మిగితా చోట్ల, స్థల సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి, మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 589 తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 480 గ్రౌండింగ్ కాగా, 474 పూర్తి అయినట్లు కలెక్టర్ అన్నారు. 6 చోట్ల పనులు ప్రగతిలో ఉన్నట్లు, మిగిలిన చోట్ల త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పాలత, వాణిశ్రీ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

